ప్రజాశక్తి

సోమవారం 27 జనవరి 2025

శ్రీ సత్యసాయి

జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

రెవెన్యూ అధికారికి ఎమ్మెల్యే అనుచరుడి బెదిరింపు

సోషల్ మీడియాలో ఆడియో హల్‌చల్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'నేను గడిచిన ఐదేళ్లు బాగా నష్టపోయాను....పెళ్లాం తాలిబొట్టు కూడా తాకట్టు పెట్టాను.. ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్‌ను...ఆమెనే చెప్పింది...ఇసుక తోలుకుంటాను...నువ్వు వచ్చి ఆపొద్దు..' అంటూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనుయాయుడి ముఖ్యమైన అనుచరుడు రెవెన్యూ అధికారిని బెదిరిస్తున్న ఆడియో ఒకటి సోషియల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇసుక అక్రమ తవ్వకాలు జరపవద్దని..ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేలకు సూటిగానే ఇది వరకు హెచ్చరికలు జారీ చేశారు. కాని ఆచరణలో ఆ హెచ్చరికలేవీ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ ఆడియోలో ఎక్కడ ఇసుక తవ్వకాలు సాగుతున్నాయన్న దానిపై స్పష్టత లేకపోయినప్పటికీ తవ్వకాలు జరుగుతున్నాయి..అడ్డుకోవద్దని చేసిన హెచ్చరికలు మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. 'అవసరమైతే రికార్డు చేసుకో..నేను ఎవరికి భయపడను.. ఎమ్మెల్యేకి రైట్ హ్యాండ్ నేను..సిఐ కూడా చెప్పాను ఎమ్మెల్యే కూడా చెప్పారు.నీవెందుకు ఆపాతున్నావు..రేపు నీవొచ్చినా ఇసుక తోలడం మాత్రం ఆపను.నేను డబ్బులు పెట్టి కొని తోలుతున్నా..భార్య పుస్తెలు కూడా తాకట్టు పెట్టి కొన్నాను. దాన్ని అడ్డుకుంటే సరైంది కాద'ని అనుయాయుడు హెచ్చరించాడు.దానికి అనుమతుల్లేవని సదరు అధికారి చెప్పారు. సమస్యను తహశీల్దారు దృష్టికి కూడా తీసుకెళతానని వారు చూసుకుంటారని రెవెన్యూ అధికారి చెప్పారు. ఇది ఇలాగుంటే ఆ నియోజకవర్గంలో ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. కొంత మంది నాయకులు ఇసుక తవ్వకాలను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అటు పోలీసు, ఇటు రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడా ఇందులో ఉందన్న ఆరోపణలున్నాయి. నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో పెన్నా నది ప్రవహిస్తుంది. ఈ పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో ఇసుక ఉంది. ఈ ఇసుకను కొంత మంది నాయకులు తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు.

కళ్లుమూసుకున్న అధికారులు ?

ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం మోపుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతున్నారు. కాని ఆచరణలో అమలు జరగడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు, ముఖ్య నేతల కనుసన్నల్లోనే అనుమతుల్లేకుండానే ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వీటిని నిలువరించాల్సిన అధికారులు కళ్లు మూసుకుని మౌనంగా ఉండటం విమర్శలకు తావిస్తోంది.

ఖాద్రీశుడిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - కదిరిటౌన్, గాండ్లపెంట

కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి కి ఆలయ అధికారి శ్రీనివాసరెడ్డి , అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆలయ కార్యనిర్వహ ణాధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి తో పాటు అలయ అర్చకులు, దేవస్థానము అధికారుల సమక్షంలో న్యాయమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే గాండ్లపెంట మండల పరిధిలోని కట్టారుపల్లి లో శ్రీ యోగి వేమన సమాధినిహైకోర్టు జడ్జి కె శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించారు. సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ సిఐ నాగేంద్ర అడ్వకేట్ లింగాల లోకేష్ రెడ్డి , జమేదార్ శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా నంబులపూలకుంట మండల పరిధిలోని (తిమ్మమ్మ మర్రిమానును హైకోర్టు జడ్జి కె శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. గైడ్ మనోహర్ తిమ్మమాంబ జీవిత చరిత్ర జడ్జికి వివరించారు.

కదిరిలో ఖాద్రీశుడి చిత్రపటం అందజేత

కదిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు వినతి : కదిరి లో అదనపు జిల్లాకోర్టు ను ఏర్పాటు చేయాలని కదిరి న్యాయవాదుల సంఘం నాయకులు హైకోర్టు జడ్జికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కోర్టు అనంతపురంలో ఉన్న జిల్లాకోర్టుకు కక్షిదారులు అనేక వ్యవప్రయాసలకు ఓరి దాదాపు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని కదిరిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, న్యాయవాదులు సత్యనారాయణ గుప్తా, సుబ్బరాజు గుప్తా, ఉమమహేశ్వర రెడ్డి, భైరవ ప్రసాద్, రామస్వామి, రమేష్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు రాజ్యాంగస్ఫూర్తిని అలవర్చుకోవాలని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ టిఎస్. చేతన్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రగతి, అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ జగదీష్, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- కలెక్టర్ టిఎస్. చేతన్
- పోలీస్‌పరేడ్‌లో జాతీయ పతాకావిష్కరణ
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ప్రతి పౌరుడు దేశభక్తి, రాజ్యాంగ స్ఫూర్తి అలవర్చుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఆదివారం76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్, జిల్లా ఎస్పీ వి. రత్న , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ఉంటూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అభివద్ధి గురించి తన ప్రసంగంలో తెలియజేశారు. తదనంతరం స్వాతంత్ర సమరయోధులైన కీర్తిశేషులు గాజుల నరసయ్య కుటుంబ సభ్యుడైన శివరాం ప్రతాప్ కు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతికకార్యక్రమాలు

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పుట్టపర్తి పోలీస్ పెరియడ్ గ్రౌండ్లో ఆదివారం ఉదయం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరింప చేశాయి. ధర్మవరం జీవనజ్యోతి పాఠశాల, జగరాజుపల్లి కేజీబీవీ విద్యార్థులు, గిరిజన సంక్షేమ పాఠశాల కదిరి, గోరంట్ల విద్యార్థినిలు, బుక్కపట్నం డైట్ కాలేజీ విద్యార్థిని విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి ఉట్టిపడే విధంగా మరియు మతసామరస్యం జాతీయ సమైక్యత పెంపొందించుకునే విధంగా సందేశాత్మకంగా విద్యార్థుల కళా నృత్య ప్రదర్శనలు జరిగాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధికారులు అభినందించారు.

ఉత్తమ శకటాల వివరాలు

హిందూపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ శకటం ఆకర్షణీయంగా నిలిచి మొదటి బహుమతిని పొందింది. అన్న క్యాంటీన్ మోడల్ గా ఏర్పాటు చేసిన శకటం ప్రజలను ఆకట్టుకున్నాయి. రెండవ స్థానం బహుమతిని జిల్లా పరిషత్ సీఈవో పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటం, మూడవ స్థానం బహుమతి ఉపాధి హామీ పథకం డ్వామా, నాలుగవ స్థానం బహుమతిని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటం సంపాదించింది. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్, ఎస్పీ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, పట్టు పరిశ్రమ, ఉద్యాన శాఖ,ఏపీఎంఐపి, డి ఆర్ డి ఏ, వెలుగు, మెప్మా ,ఐసిడిఎస్,. చేనేత జౌళి శాఖ, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలు, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 102, 104, 108 వాహనాల ను ప్రజాక్షేత్రంలో ఏర్పాటు చేశారు. ఉత్తమ స్టాల్ గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మొదటి బహుమతి పొందింది. రెండవ స్థానం బహుమతి అటవీశాఖ కాగా మూడవ స్థానం బహుమతిని పశుసంవర్ధక శాఖ పొందింది. గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థులు ,యువకులు , అధికారులు అనధికారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డిఆర్ఒ విజయ సారథి, డీఎస్పీ విజయ్ కుమార్, ఆర్‌డిఒ సువర్ణ, సిపిఒ విజయ్ కుమార్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డ్వామా పీడీ విజయానంద్, డీఎస్ఒ వంశీకృష్ణ, డిఇఒ క్రిష్టప్ప తదితర శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

కలెక్టర్‌కు గౌరవ వందనం చేస్తున్న పోలీసుజాగిలం

చిన్నారుల నృత్య ప్రదర్శన

సంయమనం పాటించండి

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండలో జరిగిన ఘటన బాధాకరమని మంత్రి ఎస్.సవిత విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనను మతాలకు, కులాలకు ఆపాదించొద్దని, అందరూ సంయమనం పాటించాలని, కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటివారైనా, చివరికి తమ పార్టీ నేతలైనా ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. ఒకరిద్దరి మధ్య జరిగే ఘటనలను మతాలకు, కులాలకు ఆపాదించొద్దని మంత్రి కోరారు. ఘటనపై పోలీసుల విచారణకు ఆదేశించామన్నారు.

దురదృష్టకరం : పెనుకొండ పట్టణంలో జరిగిన ఘటన దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎంపీ బికె. పార్థసారధి కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెనుకొండ పట్టణం ప్రశాంత వాతావరణానికి నిలయమన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలకు రూ.1.50లక్షలు విలువ చేసే సామగ్రి అందజేత

ప్రజాశక్తి-హిందూపురం

రూరల్ మండలం ఎస్ గొల్లపురం, గుడ్డంపల్లి ప్రాథమిక పాఠశాలలకు ఐడిబిఐ బ్యాంక్ వారు సిఎస్ఆర్ నిధుల నుంచి 1.50లక్షలు విలువ చేసే సామాగ్రిని ఆదివారం అందించారు. అందించిన సామాగ్రిని ఎంఇఓ గంగప్ప పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంక్ వారు ఈ పాఠశాలకు కావలసిన డ్యూయల్ డేస్కులు, చైర్లు, అలమర తదితర సామాగ్రి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, మహేష్, హెచ్ ఎం రంగమ్మ, ఉపాధ్యాయురాలు శ్రీ గంగా, చైర్మన్ గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో కూటమి పార్టీల మధ్య ఘర్షణ

బీజేపీ, టీడీపీ నాయకుల వాగ్వాదం
పరిస్థితి ఉద్రిక్తం - పోలీసుల మోహరింపు
ఓ నాయకుడు పార్టీ మారే ఘటనే కారణం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణంలో ఆదివారం సాయంత్రం కూటమి పార్టీల్లో ప్రధానమైనవైన టిడిపి, బిజెపి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరుపార్టీల నాయకులు వాగ్వాదానికి దిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డీఎస్పీ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఘర్షణల కారణంగా పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడటంతో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ధర్మవరానికి చెందిన వైసిపి నాయకుడు బిజెపిలో చేరే విషయంలో టిడిపి, బిజెపి నాయకుల మధ్య విబేధాలు వచ్చినట్లు సమాచారం. వైసిపి నాయకుడు బిజెపిలోకి చేరే విషయంలో టిడిపి నాయకులు విబేధించినట్లు తెలిసింది. ఆ నాయకుడిని తాము తమపార్టీలోకి చేర్చుకుంటామని బిజెపి నాయకులు పట్టుపట్టడంతో ఇరుపార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్త వాతారణం నెలకొన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా డీఎస్పీ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసు విభాగం అప్రమత్తంగా పనిచేస్తోందని చెప్పారు.

ధర్మవరంలో ఆదివారం రాత్రి పోలీసుల బందోబస్తు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగప్రసాద్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని ఎస్సీలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగా ప్రసాద్ పేర్కొన్నారు. ఎస్సీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఏటా కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్న, ఇంకా పలు ఎస్సీ కాలనీలలో తాగునీరు, రహదారులు, వీధిలైట్లు, శ్మశాన వాటికలు తదితర మౌలిక సదుపాయాలు లేకపోవటంతో పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్సీ విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేసి వారి విద్యకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. ఉన్నత చదువులకు తగిన నిధులు కేటాయిస్తూ ప్రోత్సహిస్తోంది. వసతిగృహాల్లో సైతం పలుచోట్ల తాగునీరు, ప్రహరీ, సొంత భవనాలు లేనందున ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో డప్పు కళాకారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే ఇంకా పలు ఎస్సీ డప్పు కళాకారులు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖి ఇంటర్వ్యూలో పలు అంశాలను వివరించారు.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి? అమలు చేస్తున్న పథకాలు వివరించండి?

జవాబు : జిల్లాలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 17 ప్రీమెట్రిక్ వసతిగృహాలు, 9 కళాశాల వసతిగృహాలు, ఇంటర్ నుంచి పీజీ వరకు నిర్వహించడం జరుగుతోంది. ప్రీ మెట్రిక్ వసతి గృహాలను మూడు నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒటున్నారు. ఈ వసతి గృహాల్లో మొత్తం 2034 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తోంది. వసతిగృహాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, కార్పెట్లు మొదలగునవి ఉచితంగా అందిస్తోంది. నెలకు రూ. 1150 నుండి రూ. 1600 వరకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు రూ. 130 నుండి 250 రూపాయల వరకు చెల్లిస్తుంది.

ప్ర : వసతిగృహాల్లో వసతులు, సౌకర్యాలు ఏమిటి? విద్యార్థులకు అందిస్తున్న పథకాలు వివరించండి?

జ : జిల్లాలోని 23 సాంఘిక శాఖ వసతిగృహాల మరమ్మతులకు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం రూ. 5.85 కోట్లు మంజూరు చేసింది. త్వరలోనే మరమ్మతు పనులు చేపట్టి ఇతర సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటాము. ఎస్సీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఐటిఐ, పాలిటెక్నిక్ నుంచి పీజీ వరకు అర్హులైన విద్యార్థులకు వసతి, భవన ఇతర ఖర్చులకోసం నగదు మంజూరు చేయబడుతుంది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద ఆర్థిక వెనుకబడిన ఎస్సీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించే వారికి తగిన ఫీజులు ప్రభుత్వం భరిస్తుంది. నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు 2024 డీఎస్సీ ఉచిత కోచింగ్ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం.

ప్ర : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించండి?

జ : ప్రధానమంత్రి అనుచిత అభ్యుదయ యోజన (పీఎం ఏ జె వై) పథకం క్రింద వివిధ రకాల చేతివృత్తుల వారి కోసం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఈ పథకం కింద ఆరు బాలికల వసతిగృహాల నిర్మాణం కోసం రూ. 33 కోట్లతో ప్రతిపాదనలు పంపాము. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద విద్య, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు తదితర సమగ్ర అభివృద్ధికి గ్రామాలను కేంద్రం ఎంపిక చేసింది. 500 జనాభా కంటే ఎక్కువ ఉన్న జనాభాలో 40 శాతం కన్నా ఎక్కువ ఉన్న గ్రామాల అభివృద్ధి కోసం ఈ పథకం ప్రవేశపెట్టారు. సత్యసాయి జిల్లాలో అమరాపురం మండలం హల్కూరు గ్రామం ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్మాణాల కోసం నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టం పథకం ప్రవేశపెట్టింది. ఇది శానిటేషన్ కార్మికుల సంక్షేమం, సురక్షితమైన శానిటేషన్ సేవలను ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు రక్షణ పరికరాలు అందించడం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కార్మికులకు సాంఘిక భద్రత, ఆరోగ్య బీమా పింఛను వంటి ప్రయోజనాలు అందించడం జరుగుతుంది.

ప్ర : ఇతర పథకాలు వివరించండి?

జ : ఎంపికైన డప్పు కళాకారులకు ప్రతినెల రూ. 4వేల పింఛను మంజూరు అవుతోంది. ఇంకా పలువురు కళాకారులు దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలించి వారి దరఖాస్తులను ప్రభుత్వానికి పంపి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. అలాగే ఎస్సీ కుటుంబాల వారికి నెలకు 200 యూనిట్లు విద్యుత్ వాడకంపై బిల్లులు లేకుండా ఉచితంగా వినియోగించుకోనే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది.

శివరంగప్రసాద్

ప్ర : మీ శాఖలో సిబ్బంది కొరత ఉందా? ఎస్సీ వర్గాలకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

జ: ఉన్న సిబ్బందితోనే పనిచేసుకుంటున్నాం. ఎస్సీల అభివృద్ధి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. వాటిని విద్యార్థులు, ఎస్సీలు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలి. విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి.

ఉద్యోగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు

పుట్టపర్తిలో మాట్లాడుతున్న ఈఎస్ వెంకటేష్

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ఉద్యోగ వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని గణేష్ కూడలిలో ఆందోళన చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు 8 గంట లకు మాత్రమే వేతనం ఇస్తాము.. 12 గంటలు పనులు చేయాలని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనడం కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలన్నారు. ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ తరహాలో ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారన్నారు. వీరందరికీ న్యాయం జరగాలంటే నల్ల చట్టాలను రద్దు చేయాలని, లేనిచో భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్.నరసింహులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్, నాయకులు అంజి, గంగాధర్, పవన్‌కుమార్, నాగరాజు, రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొ న్నారు.

ధర్మవరం రూరల్ : కార్మికుల సమస్యలు, హక్కులపై సిఐటియు ఆధ్వ ర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అంతకుముందు సిఐటియు నాయకులు జెవి.రమణ, ఎస్‌హెచ్.బాషా, టి.అయూబ్ ఖాన్, ఎల్.ఆదినారాయణ అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకురాకుండా ప్రభుత్వాలకు మంచిబుద్ధిని ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు సీనియర్ నాయకులు హైదర్‌వలి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సరస్వతి, ఫాతిమా, దీన, పోతక్క, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బాబు, ముకుంద, శ్రీరాములు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్‌జాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 చట్టాలుగా కుదించడం సరికాద న్నారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆత్మహత్యలు ఆపాలని, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలన్నారు. లేనిచో సిపిఎం, సిఐటి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటి యు మండల కార్యదర్శి బండల వెంకటేష్, పోతులయ్య, ఆవాజ్ కమిటీ సభ్యులు బాషా, నౌషాద్, రఫీ, టైలర్ ముత్తు, బాబా, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ధర్మవరంలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

బాలయ్యకు పద్మభూషణ్ అవార్డుపై హర్షం

పురంలో బాలయ్య అభిమానుల సంబరాలు

ప్రజాశక్తి-కొత్తచెరువు

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణ మన్నారు. భారతీయ కళా ప్రపంచంలో తెలుగు ప్రజల ప్రతిభకు ఇదే నిదర్శనం అన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : ప్రముఖ సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవా ర్డు రావడం పట్ల టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, బేకరీ గంగాధర్, మహ మ్మద్ రఫీ, సాలక్కగారి శ్రీనివాసులు, రామ్, లక్ష్మణ్, కొత్తపల్లి జయప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు.

ముదిగుబ్బ : నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం పట్ల మండల ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు లెజెండ్ శివయ్య, ఉపాధ్యక్షుడు మినిగి తిరుమలేష్, దొరిగల్లు ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన ఎన్‌బికె అభిమానులు, సోషల్ మీడియా అధ్యక్షుడు రామంజి, ప్రచార కార్యదర్శి జి.నరసింహులు హర్షం వ్యక్తం చేశారు.

హిందూపురం : స్థానిక ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు దక్కడం పట్ల పట్టణంలో బాలయ్య అభిమా నులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, పెద్దఎత్తున బాణసంచా పేల్చి, కేక్ కట్ చేశారు. బోయపేటకు చెందిన బాలయ్య అభిమాని రంగనాథ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఎన్‌బికె ఫ్యాన్స్ రూ. 25వేలు అందజేశారు.

వాషింగ్ మిషన్లు వితరణ

ప్రజాశక్తి-కదిరి టౌన్

వాషింగ్ మిషన్లు అందజేస్తున్న డాక్టర్ మదన్, బాబ్‌జాన్

రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం రూరల్ పరిధిలోని మోటుకుపల్లి సమీపంలోని ఆర్‌డిటి బధిరుల పాఠశాలకు డాక్టర్ మదన్‌కుమార్, బాబ్‌జాన్ రెండు వాషింగ్ మిషన్లు అందజేశారు. ముందుగా డాక్టర్ మదన్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. వారికి ఆర్‌డిటి ప్రత్యేక పాఠశాల మేనేజర్ మధు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

నరసింహులుకు ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండలంలోని ధనియానిచెరువు హరిజన వాడకు చెందిన దళిత యువకుడు నరసింహులు ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలియడంతో వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి రూ. 20వేలు, రాష్ట్ర అధికార ప్రతినిధి రూ. 20వేలు, నాయకుడు రూ. 10 వేలు కలిపి మొత్తం రూ. 50 వేల నగదును ఆదివారం నరసింహులుకు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాఘవయ్య, నాయకులు అల్లాబకాష్, జయరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా ఓబులేసు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పట్టణంలోని సాయినగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ ఓబులేసు(ఫొటో సాయి) జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో నియామక పత్రాలు అందుకున్నారు. ఓబులేసు ఎంపిక పట్ల దళిత సంఘాల నాయకులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తిప్పన్న, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఓబులేసు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఓబులేసు మాట్లాడుతూ అందరి సహకారంతో వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-కదిరి టౌన్

వాల్మీకి, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

'పురం' మున్సిపల్ శకటానికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-హిందూపురం

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం పుట్టపర్తి పెరేడ్ మైదానంలో నిర్వహించిన శకటాల ప్రదర్శనలో హిందూపురం పురపాలక సంఘం తరపున ప్రదర్శించిన అన్నా కాంటీన్ శకటానికి మొదటి బహుమతి వరించింది. జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ప్రశంశ పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, అధికారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ బి ఆనంద్ రాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అలివేలమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఆర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కమిషనర్



కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ధర్మవరం ఎంపిడిఒ సాయిమనోహర్, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ పోలప్ప, కొత్తచెరువు ప్రిన్సిపల్ జ్యోతిర్లత

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

వివిధ శాఖల్లో ప్రభుత్వ అధికారులు అందించిన విశిష్ట సేవలకు గానూ ఆదివారం పుట్టపర్తి పట్టణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి పలువురు ఉత్తమ అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారి వివరాలు..

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరిచిన 591 మంది జిల్లా, మండల స్థాయి అధికారులకు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్, ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఉత్తమ అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాస్థాయి అధికారులు 43 మందికి అవార్డులు ప్రదానం చేశారు. వారిలో ఆర్‌డిఒలు పుట్టపర్తి-సువర్ణ, పెనుకొండ-ఆనంద్‌కుమార్, ధర్మవరం-ఎ.మహేష్, కదిరి-వివిఎస్.శర్మ, ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులకు కలెక్టర్, ఎస్పీ అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సోమందేపల్లి మండల సర్వేయర్ పెడపల్లి వినోద్‌కుమార్‌రెడ్డి కలెక్టర్ నుంచి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

పెనుకొండ : పెనుకొండ ఆర్‌డిఒ ఆనంద్‌కుమార్ ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. రెవెన్యూ డివిజన్‌లో ఉత్తమ ఫలితాలు రాబట్టినందుకు ఆర్‌డిఒకు ఈ అవార్డు దక్కింది. ఆర్‌డిఒ మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందని, డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్డీవోకు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు అభినందనలు తెలిపారు.

కదిరిటౌన్ : ఎంపిడిఓ పోలప్ప, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు.

మడకశిర : డిఆర్‌డిఎ పిడి కెఎన్ నరసయ్య కలెక్టర్ చేతన్ నుంచి అవార్డు అందుకున్నారు. ఆయన మహిళా సంఘాల బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. పిడికి అవార్డు దక్కడం పట్ల నియోజకవర్గం లోని మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ ఎపిడి లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఇంజినీర్, రొళ్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, తహశీల్దార్ కార్యాలయం సర్వేయర్, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ రవి, అవార్డులు అందుకున్నారు.

కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్‌డిఎ పిడి కెఎన్.నరసయ్య

ధర్మవరం రూరల్ : ఎంపిడిఒ సాయి మనోహర్ ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎంపిడిఒకు కార్యాలయ ఏఓ అబ్దుల్‌నబి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

గాండ్లపెంట : తహశీల్దార్ బి.బాబురావు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతుల సమస్యలు పరిష్కరించి సేవలందించినందుకు అవార్డు దక్కింది. తహశీల్దార్‌కు సీనియర్ అసిస్టెంట్ జాఫర్, ఆర్.అశోక చక్రవర్తి, కార్యాలయ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

కొత్తచెరువు : స్థానిక సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్లత, డివిఇఒ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వృత్తి విద్యాధికారి నరసింహులు పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. వారికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నల్లచెరువు : స్థానిక కెజిబివిలో పని చేస్తున్న అటెండర్ సుగుణమ్మ, ఎంఆర్‌సిలో పనిచేస్తున్న మల్లికార్జునరెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో పనిచేస్తున్న గంగాధర్ పుట్టపర్తిలో సంబంధిత జిల్లా అధికారుల నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. మేజర్ పంచాయతీ సర్పంచి పంచరత్నమ్మ ఢిల్లీలో జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు.

తాడిమర్రి : మండల ఎపిఎం సాంబశివుడు పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయనకు ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎంపిడిఒ కార్యాలయం, ఉపాధి హామీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయ టైపిస్టు రవీంద్ర నాయక్ జిల్లా అధికారుల నుంచి ప్రశంసా పత్రం అందకున్నారు. ఆయనకు ప్రజాప్రతినిధులు, ఎంపి డిఒ రంగారావు, ఈఓఆర్‌డి విజయ శేఖర్ నాయుడు, ఉపాధి హామీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పురం కమిషనర్ సంఘం శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ రామాంజనే యులు

ఓబుళదేవరచెరువు : స్థానిక అంగన్వాడీ కేంద్రం-1లో కార్యకర్తగా పనిచేస్తున్న జయమ్మ జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడి వరలక్ష్మి పాల్గొన్నారు. జయమ్మకు అంగన్వాడీ సూపర్‌వైజర్ విజయకుమారి అభినందనలు తెలిపారు.

అగళి : మండలంలోని బిసి హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా, ఎంఇఒ కార్యాలయంలో ఎస్ఎస్ఎ వారిచే ఎమ్మార్సీలో పనిచేస్తున్న మల్లేష్ ఉత్తమ మెసెంజర్‌గా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ గా సూర్యనారాయణ

రొద్దం : అసిస్టెంట్ ఇంజినీర్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేశారు.

ముదిగుబ్బ : స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.నరేష్ జిల్లా కలెక్టర్ .చేతన్, ఎస్పీ వి.రత్న నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. నరేష్‌కు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

హిందూపురం : మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో పాటు టెక్నికల్ ఆఫీసర్ బి .ఆనంద్ రాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అలివేలమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఆర్.రామాంజనే యులు, మెప్మా విభాగంలో పనిచేస్తున్న డిఎంసి గంగులయ్య, సిఓ పరంజ్యోతి, కమిషనర్ అటెండర్ చంద్రశేఖర్, పిహెచ్ వర్కర్ నటరాజ్ జిల్లా కలెక్టర్ చేతన్ నుంచి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



డిఇఒ క్రిష్టప్ప నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సుగుణమ్మ(నల్లచెరువు)

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న పెనుకొండ ఆర్‌డిఒ ఆనంద్‌కుమార్, గాండ్లపెంట తహశీల్దార్ బాబురావు, ఒడిసి అంగన్వాడీ కార్యకర్త జయమ్మ, తాడిమత్రి ఎపిఎం సాంబశివుడు, రొద్దం ఎఇ సూర్యనారాయణ, అగళి వార్డెన్ సికిందర్

వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని ఏఆర్.రొప్పం గ్రామంలో ఏర్పాటుచేసిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాతంత్ర్యసమరయోధులు, వీర నాయకుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా వారి విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వడ్డెర కులస్తులను గుర్తించి వారికి పనిముట్లు, భవన నిర్మాణ కార్మికుల లైసెన్స్‌లు ఇచ్చిందన్నారు. ప్రభుత్వంలోని వడ్డెర్లకు అనేక పదవులు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దేవళ్ల మురళి, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, రఘురామ్, నాయకులు నాగరాజు, అక్కంపల్లి బాబు, సర్పంచి నాగరాజు, ప్రధాన కార్యదర్శి రంగేగౌడ్, రామచంద్ర, నరసేగౌడ్, భాస్కర్‌రెడ్డి, సుధప్ప, సిద్ధప్ప, దానకర్ణ, రవి, వడ్డెర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి పెద్దపీట

జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

ప్రజాశక్తి-మడకశిర

కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ తెలిపారు. వైసిపి హయాంలో బిసి, ఎస్సీ, ఎస్టీలను విస్మరించారని విమర్శించారు. పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లలో వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వారి కుటుంబం మీద పెట్టిన దృష్టి బిసి, ఎస్సీ, ఎస్టీల మీద పెట్టలేకపోయారని మండిపడ్డారు. వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ వైసిపి ప్రభుత్వంలో అప్పటి సిఎం జగన్, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సహాయ, సహకారాలతో వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు ఏఆర్.రొప్పం గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ మండల కన్వీనర్ శివాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అరుణ

రాష్ట్ర సమ్మెకు మద్దతు కోరిన విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 20న చేపట్టిన రాష్ట్ర సమ్మెకు మద్దతు తెలపాలని వైసిపి నాయకులు వేణురెడ్డిని ఆ సంఘం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో వారు వేణురెడ్డిని కలిసి తాము ఎదుర్కొంటునక్న సమస్యలను వివరించి, సమ్మెకు మద్దతు కోరారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్ల సంఘం నాయకులతో పాటు వైసిపి నాయకులు శివ, బసవనపల్లి ధనుంజయ రెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు వేణురెడ్డి

ముగిసిన అభయ నిస్వార్థ ఫౌండేషన్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-హిందూపురం

స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాలలో అభయ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాల క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిస్వార్థ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, సిద్దగిరి శ్రీనివాస్ మాట్లాడుతుఅభయ నిస్వార్థ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు లబ్ది చేకూరుతోందని అన్నారు. ఈ పరీక్షల్లో 192 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన బాలురు-60, బాలికలు-60 మొత్తం 120 మందిని ఎంపిక చేసి, పదవ తరగతి పరీక్షలు అయిన వెంటనే అనంతపురంలో రెండు నెలల పాటు వివిధ పోటీ పరీక్షలకు గురుకుల పద్దతిలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సామ్రాజ్యం, అజీజియ హెడ్మాస్టర్ రంగనాయకులు, ఓరియంటల్ హెడ్మాస్టర్ పెన్నోబులం, నిస్వార్థ ప్రతినిధులు అశోక్, కృష్ణమోహన్, రామాంజినేయులు, కేశవ్ రెడ్డి, లోకనాథ్, బాల కష్ణ, సురేంద్ర, మంజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షాక్‌తో రైతు దుర్మరణం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని మల్లాకాలువ గ్రామంలో శనివారం రాత్రి ఓ రైతు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానిక రైతులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన లక్ష్మన్న కుమారుడు గంగాధర్(40) ప్రతి రోజూ రాత్రి పొలానికి కాపలాగా వెళ్లేవాడు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

బైక్ బోల్తా.. బాలుడు మృతి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ముఖేష్‌నాయక్(ఫైల్‌ఫొటో)

ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని అడవిబ్రాహ్మణ పల్లితండాకు చెందిన ఇస్లావత్ ముఖేష్ నాయక్(15) ద్విచక్ర వాహనంపై మారెమ్మ గుడికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని బత్తలపల్లి ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంలో బాలుడి తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణ శివారులోని రేగాటిపల్లి రహదారిలో ఉన్న భైరవ గుడి సమీపంలో ఆదివారం రైతు నరేంద్రకు చెందిన గడ్డివామికి ఎవరో ఆకతాయిలు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలి బూడిదైంది. బాధిత రైతు నరేంద్ర మాట్లాడుతూ మద్యం తాగడానికి వచ్చిన వ్యక్తులు రెండు గడ్డి వాములకు నిప్పు పెట్టడంతో సుమారు రూ. 1.5 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి సాయం అందించాలని రైతు కోరారు.

గణతంత్ర వేడుకలకు ఎంపిపికి అందని ఆహ్వానం

ప్రజాశక్తి-గాండ్లపెంట

గణతంత్ర వేడుకలకు తనకు ఆహ్వానం అందలేదని ఎంపిపి బి.గంగాజమ్మ ఓ ప్రకటన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఒ వెంకటరామిరెడ్డి అన్ని శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపి తనను విస్మరించారని వాపోయింది. గణతంత్ర దినోత్సవం రోజున దళిత మహిళకు అవమానం జరిగిందని పేర్కొంది. ఎంపిడిఒ విధుల్లో చేరినప్పటి నుంచి తమకు ఏ విషయంలోనూ సమాచారం ఇవ్వడం లేదని అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

సచివాలయాల్లో ఎగరని జాతీయ జెండా..!

ప్రజాశక్తి-చిలమత్తూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం చిలమత్తూరులోని సచివాలయం-1, 2, 3లో ఏ ఒక్క దానిలో జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఉదయం 10:30 గంటలైనా ఆయా సచివాలయాల్లో ఎక్కడా జాతీయ జెండాను ఆవిష్కరించలేదని స్పష్టమైంది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పంద్రాగస్టు, రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిం చాల్సి ఉంటుంది. అయితే ఈ సచివాలయాల్లో ఉద్యోగులు జాతీయజెండాను ఆవిష్కరించడ పోవడంపై ప్రజలు మండిపడు తున్నారు.

సచివాలయం-3లో జాతీయజెండాను ఆవిష్కరించని దృశ్యం

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ధర్మవరం ఎంపిడిఒ కార్యాలయంలో గాంధీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపిడిఒ సాయిమనోమర్, ఉద్యోగులు

‘76వ గణతంత్ర దినోత్సవ(రిపబ్లిక్ డే) వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా కన్నుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం ఔన్నత్వాన్ని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జాతీయగీతం ఆలపించారు. చివరగా మిఠాయిలు పంచిపెట్టారు.’

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏడి వేలాయుధం, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ తుంగ ఓబుళపతి, కమిషనర్ ప్రహ్లాద, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ విజయ్ కుమార్, పట్టణ సిఐ కార్యాలయంలో సిఐ సునీత, డిఆర్‌డిఎ కార్యాలయంలో పిడి నరసయ్య మువ్వన్నెల జండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. సత్యసాయి విద్యాసంస్థలు, ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలలో సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్ జాతీయజెండాను ఎగరవేశారు.

కొత్తచెరువు : పట్టణంలోని డిఇఒ కార్యాలయంలో డిఇఒ క్రిష్ణప్ప, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, ఎంపిడిఒ నటరాజు, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బాలాంజనేయులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నటరాజు, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం నారాయణ, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాధా నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ ఇందిర, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జ్యోతిర్లత, డివిఇఒ కార్యాలయంలో రఘునాథరెడ్డి, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో వాణిబాయ్, నూర్జహాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎంఎస్.కిరణ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులకు బహుమతులు అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని ఇందిరా గాంధీ కూడలి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలమత్తూరు గాంధీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నగిరి శ్రీహరి ప్రసాద్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు.

గాండ్లపెంట : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి.బాబురావు, పోలీస్ స్టేషన్‌లో ఇన్‌ఛార్జి జమేదారు శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో వెంకటరామిరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో లక్ష్మిప్రియ, పశు వైద్య కార్యాలయంలో బి.చెన్నకేశవనాయక్, ట్రాన్స్‌కో కార్యాలయంలో శ్రీనివాసులు, ఎంఆర్‌సిలో ఎంఇఒ కృష్ణానాయక్, పిహెచ్‌సిలో వైద్యాధికారి మహేశ్వరమారుతి, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం సిద్ధారెడ్డి, పామిడి ముంతాజ్‌అలీ, సచివాలయంలో సర్పంచి ఎస్.రామ్‌తుల్లా, కేరళ మోడల్ స్కూల్‌లో కరస్పాండెంట్

గోరంట్ల ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో నరేంద్ర కుమార్, ఉద్యోగులు

జోసెఫ్, ఆదర్శ పాఠశాలలో హెచ్‌ఎం మల్లికార్జున జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నంబులపూలకుంట : ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాము, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ దేవేంద్రనాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వలిబాషా, కెజిబివిలో ఎస్ఒ రిహానా, ఎంఆర్‌సిలో ఎంఇఒ గోపాల్‌నాయక్, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శిరీష, నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ నాగరత్నమ్మ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

పెనుకొండ : మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్దామని ఆర్‌డిఒ ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఆనంద్‌కుమార్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులు, టిడిపి కార్యాలయంలో మండల, పట్టణ పార్టీ కన్వీనర్లు సిద్దయ్య, శ్రీరాములుయాదవ్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. సిద్ధార్థ పాఠశాలలో కరస్పాండెంట్ లింగారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొండాపురం స్వామి పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనందమ్మ, ఎస్‌ఎంసి ఛైర్మన్ రవీంద్రారెడ్డి, కౌన్సిలర్ గిరి, వైస్ ఛైర్మన్ అనిత, ఉపాధ్యాయులు కాడిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి రాకేష్

పెనుకొండ టౌన్ : పట్టణంలోని ఎంపి బికె పార్థసారధి కార్యాలయంలో ఎంపి బికె సతీమణి కమలమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. పట్టణంలోని ఆంధ్ర లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను పెనుకొండ ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియే షన్ నాయ కులు, సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు. శాంతినికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ జె.శ్రీకాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మడకశిర : టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, రంగాపురంలోని శ్రద్ధ ఇంటలెక్చువల్ పాఠశాలలో ఛైర్మన్ రాధాకష్ణ, ఎంపిడిఒ కార్యాలయంలో సోనియాబాయ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో వెంకటేశులు, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డీఈ మనునాయక్, ఆమిదాలగొంది జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం, ఎస్ ఎంసి ఛైర్మన్ రంగస్వామి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రొళ్ల మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ షెక్షావలి, రెవెన్యూ సిబ్బంది, వన్నప్పపాలెంలో మాజీ సర్పంచి కృష్ణమూర్తి, ఎం.రాయపురం ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎంసి ఛైర్మన్ ఉగ్రగౌడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

తలుపుల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రామనాయక్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

పరిగి : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ హసీనా సుల్తానా, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రంగడు, ఎంపిడిఒ కార్యాలయంలో శ్రీధర్, ఎంఆర్‌సిలో ఎంఇఒలు లక్ష్మీదేవి, శేషాచలం, వ్యవసాయ శాఖ కార్యాలయంలో విజయభారతి, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం సత్యఏలిరాజ్, ఎం.లింగన్న విద్యా సంస్థలో సంస్థ అధ్యక్షుడు కెటి.శ్రీధర్, విశ్వ దీప్తి పాఠశాలలో హెచ్‌ఎం రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

అమడగూరు : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మునెప్ప, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటనారాయణ, ఎంఆర్‌సిలో ఎంఇఒ జిలాన్‌బాషా, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

మడకశిర రూరల్ : మండలంలోని గౌడనహళ్లి జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం గిరిజమ్మ, ఆమిదాలగొంది, బుల్లసముద్రం, వైబి హళ్లి, పాపిసానపల్లి, జిల్లేడుగుంట, ఆదిరెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు మువ్వన్నెల జండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం గురించి వివరించి, మిఠాయిలు పంచిపెట్టారు. చడం జరిగింది

గోరంట్ల : ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నరేంద్రకుమార్, మండల రెవెన్యూ కార్యాలయం లో తహశీల్దార్ మారుతి, సచివాలయాల్లో ఉద్యోగులు జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జండా వందనం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, వేణు రాయల్, మరిరెడ్డిపల్లి నరసింహులు, గంగాధర్, డిష్ శ్రీనివాసులు, చంద్రారెడ్డి, పులేరు పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ జయపాల్‌యాదవ్, అజ్మతుల్లా పాల్గొన్నారు

అగళి : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పురవీధుల్లో ఊరేగించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు.

నల్లచెరువు : స్థానిక బ్రిలియంట్ స్కూల్‌లో కరస్పాండెంట్ కె.శ్రీనివాసులు జాతీయజెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. సాంస్కృ తిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యు.కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సాయిమనోహర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో అబ్దుల్‌నబి, ఎపిఒ అనిల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ జె.సుబ్రహ్మణ్యం, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మినారాయణ, నాగేంద్ర, టిఎలు పుణ్యవతి, సత్య, సిబ్బంది అరుణమ్మ పాల్గొన్నారు.

రొద్దం : మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ జాతీయజెండాను ఆవిష్కరించారు. కెజిబివిలో విద్యార్థినులు పాఠశాల నుంచి పెనుగొండ-పావగడ ప్రధాన రహదారి వరకూ ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడ్డారు. గౌరాజుపల్లి, అమ్మకొత్తపల్లి, శేషాపురం, తదితర పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారున. కల్లుకుంట పాఠశాలలో టిడిపి నాయకులు హనుమంతరాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, ఉపాధ్యాయులు మల్లికార్జున, బాలాజీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నరహరి, మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ, పవన్‌కుమార్, శ్రీనాథ్‌చౌదరి, మాజీ ఎంపీపీ నరసింహులు, రామకృష్ణ, క్రిష్టప్ప, పుల్లప్ప పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక జడ్పీ హైస్కూల్, ఎంజెపి కళాశాల, జూనియర్ కళాశాల, వర్షా సైనిక్ స్కూల్, రవీంద్ర భారతి పాఠశాల, తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీస్ స్టేషన్, సచివాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధమ్మ, జడ్పిటిసి సభ్యులు భూతరాజు, ఎంపిడిఒ గంగాధర్, తహశీల్దార్ కరుణాకర్, ఎస్ఐ రాజకుళ్లాయప్ప, టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, అధికారులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. మహాత్మగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ నారాయణస్వామి, టౌన్ సిఐ శివరాముడు, ఎంపిపి ఆదినారాయణ యాదవ్, ఎంపిడిఒ దివాకర్, టిడిపి నాయకులు తుమ్మల మనోహర్, అంబేద్కర్ సంఘం నాయకులు రంగనాయకులు, రవి, జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం రాఘవేంద్ర, రమాదేవి, పంచాయతీ సెక్రటరీ మంజుల, తదితరులు పాల్గొన్నారు. అలాగే పివిఎస్ పాఠశాలలో ఛైర్మన్ పివి.నాయుడు జాతీయజెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ జెండా చేతపట్టి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో యోగాసనాలు, సూర్యనమస్కారాలు వేశారు.

హిందూపురం : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాల, కళాశాలలతో పాటు మద్రాసాల్లో ఘనంగా జరిగాయి. పురపాలక సంఘంలో జరగిన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అథితులుగా మున్సిపల్ చైర్మేన్ బలరామిరెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. దీనికన్న ముందు అంబేద్కర్, జాతీపితా మహాత్మ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఉద్యోగులు పాల్గొన్నారు. పాంచజన్య పాఠశాలలో అధ్యక్షులు శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మడకశిర టిడిపి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, తదితరులు

ముదిగుబ్బలో ప్రధానరహదారిపై పివిఎస్ పాఠశాల విద్యార్థుల యోగాసనాలు

హిందూపురంలో నారాయణ పాఠశాలలో జాతీయ నాయకుల వేషదారణలో విద్యార్థులు

పురం మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న ఛైర్మన్ బలరామిరెడ్డి